సాగు పెట్టుబడికి పాట్లు

- అందని రైతు భరోసా సహాయం
- ఇబ్బందులు పడుతున్న రైతులు



తాడూరు శివారులో గుంటుక కొడుతున్న రైతు

తాడూరు: వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయ్యారు. వర్షాలు కురుస్తుండడంతో పత్తి విత్తనాలు విత్తుకున్నారు. మృగశిర కార్తి ప్రారంభం కావడంతో వరినారు పోసుకుంటున్నారు. కానీ ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం రైతు భరోసాపై ఎలాంటి ప్రకటన చేయలేదు. కనీసం విధివిధానాలను రూపొందించకపోవడంతో రైతుల్లో అయోమయం నెలకొంది. ఇప్పటికే పత్తి, వరి విత్తనాలు, ఎరువుల కొనుగోలు, కూలీలు, ట్రాక్టర్ దున్న కాలకు అవసరమైన పెట్టుబడి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆగస్టు 15వ తేదీ లోపు రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేయనుండటంతో అప్పటివరకు బ్యాంకులు, సహకార సంఘాలలో రైతులు పంట రుణాలను పొందే అవకాశం లేదు.

రైతుల ఆందోళన

రైతులకు పెట్టుబడి సహాయం కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు కింద ఎకరాకు రూ.5వేల చొప్పున ఏటా రూ.10 వేలు రైతుల ఖాతాల్లో జమ చేసేది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన అమలు కావడం లేదు. గత యాసంగి సీజన్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరి ఎకరాకు రూ.5 వేల చొప్పున 16939 మంది రైతులకు రూ.21.95 కోట్లను ఖాతాలలో జమ చేసింది. ఇప్పుడు వానాకాలం సీజన్ ప్రారంభం అయ్యింది. ఇప్పటివరకు ప్రభుత్వం రైతుభరోసాపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో రైతులను ఆందోళన చెందుతున్నారు.

రైతుభరోసా డబ్బులు వేయాలి..

వానాకాలం పంటకు రైతు భరోసా డబ్బులు జమ చేయాలి. పొలాల చదును చేసుకొని పత్తి విత్తనాలు విత్తుకున్నాం. పెట్టుబడికి అప్పులు చేయాల్సి వ స్తోంది. బ్యాంకుల్లో రుణం ఇవ్వడం లేదు. ప్ర భుత్వం ఇస్తానన్న రైతు భరోసా వెంటనే ఇవ్వాలి.

– ఎం వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్

ఆదేశాలు రాలేదు..



రైతుభరోసా పథకంపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికి ఎలాంటి ఆదేశాలు రాలేదు. రైతుభరోసా కు సంబంధించి విధివిధానాలు ఖారారు కాలేదు. త్వరలో పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖతతో ఉంది.

– సాయిరమేష్‌కుమార్ ఏఓ తాడూరు

ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు



భట్టి విక్రమార్కను సన్మానిస్తున్న ఎమ్మెల్యేలు

వెల్దండ: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుటుంబసభ్యులు, మంత్రి జూపల్లి కృష్ణారావువు వేర్వేరుగా సోమవారం శ్రీశైలం మల్లికార్జునస్వామి దర్శనానికి వెళ్తున్నారు. మార్గమధ్యలో మండల కేంద్రంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వారికి పార్టీ నాయకులతో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి భట్టివిక్రమార్క పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, నాయకులు భూపతిరెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్, పర్వత్‌రెడ్డి, కృష్ణముదిరాజ్, పుల్లయ్య, శేఖర్, శ్రీనివాస్‌యాదవ్, ఎర్రశ్రీనుముదిరాజ్, తిరుపతిరెడ్డి, జయప్రకాష్, అలీ, హమీద్, రషీద్, రమేష్, అంజయ్య, మల్లయ్య, వెంకటయ్యముదిరాజ్ తదితరులు ఉన్నారు.

వంగూరు: ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు మండల కేంద్రంలోని శ్రీశైలం క్రాస్‌రోడ్డు వద్ద ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, కల్వకుర్తి కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేగారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పండిత్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్‌గౌడ్, క్యామ మల్లయ్య, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు అవకాశం ఇవ్వాలి



ఆదివాసీ చెంచులను పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

మన్ననూర్: ఆదివాసీ కార్పొరేషన్‌లో చెంచు తెగలకు నామినేట్ విధానంలో రెండు డైరెక్టర్ పోస్టులు కేటాయించాలని చెంచు సేవా సంఘం నాయకులు శంకరయ్య, శ్రీనివాసులు, పెద్దిరాజు సోమవారం లింగమయ్య స్వామి ఆలయం వద్ద డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేశారు. కార్పొరేషన్‌లో ఆదివాసీలకు అవకాశం కల్పించడంతో తమ సమస్యలు కొంత వరకైనా పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మహిళా సమాఖ్య ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కొర్రపాటి సైదులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయ, అంగన్‌వాడీ సమస్యలపై సైతం మంత్రికి వినతిపత్రం అందించారు.

క్లుప్తంగా

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

కల్వకుర్తిటౌన్: ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎంఈఓ బాసునాయక్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వం ముద్రించిన అచ్చు పుస్తకాల సిలబస్ ప్రకారం విద్యాబోధన నిర్వహించాలని తెలిపారు. పాఠశాల ఫీజుల వివరాలను గవర్నమెంట్ బాడీ తీర్మానంతో నిర్ణయించిన విధంగా నోటీసు బోర్డుపై పెట్టాలని సూచించారు. యాజమాన్యం పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్నులు, యూనిఫామ్ బ్యాగులు విక్రయించరాదన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతునేస్తం కార్యక్రమం

పెద్దకొత్తపల్లి: మండలంలోని పెద్దకార్పాముల రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తునట్లు వ్యవసాయ అధికారి శ్రీరాం సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశానికి రైతులు హాజరు కావాలని ఆయన సూచించారు.

రేపు పాఠశాలల బంద్

నాగర్‌కర్నూల్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ నెల 26 న ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల బంద్ పాటిస్తునట్లు నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ శివ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసగా పాఠశాలల బంద్ నిర్వహిస్తునట్లు తెలిపారు.

మెరుగైన విద్య అందించాలి

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిళ్లలో ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సోమవారం గ్రామ యువత సందర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలలో మౌలిక వసతులపై ఉపాధ్యాయులతో చర్చించారు. డి. శేఖర్, సంతోష్, శివకృష్ణ, హరికృష్ణ, మందని శివ, బాలకృష్ణ, రాముడు, కేశవులు, నరసింహ్మ తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ అందజేత




ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరు ప్రాథమిక పాఠశాలలో సోమవారం గ్రామానికి చెందిన దాత గంట నరేష్‌యాదవ్ విద్యార్థులకు నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్‌లను ఉచితంగా అందజేశారు. విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థితికి చేరాలని దాత నరేష్‌యాదవ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటయ్య, ఉపాధ్యాయులు విష్ణుమూర్తి, లక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఈఓకు వినతి



వెల్దండ: నిబంధనలు విరుద్ధంగా కొనసాగుతున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సోమవారం పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు సంతోష్ ఎంఈఓ శంకర్‌నాయక్ వినతి పత్రం అందజేశారు. కనీసం మౌలిక వసతులు కల్పించడం లేదని వివరించారు. ఫీజులను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు రాహుల్, తదితరులు ఉన్నారు.

యూనిఫాం సిద్ధం



తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల పాఠశాలలకు ఆయా మహిళా సంఘాల ద్వార కుట్టిన యూనిఫాం పంపిణీ పూర్తి అయినట్లు ఐకేపీ ఏపీఎం శేఖర్ తెలిపారు. మండలంలో 23 ప్రాథమిక పాఠశాలలు, 7 ప్రాథమికోన్నత, 6 ఉన్నత, కేజీబీవీ పాఠశాలలతో కలిపి మొత్తం 37 పాఠశాలలకుగాను బాలురు 1351, బాలికలు 1578 మొత్తం 2929 మంది విద్యార్థులకు మొదటి విడతగా వచ్చిన యూనిఫాంను తయారుచేసినట్లు పేర్కొన్నారు. సోమవారం ఆయా పాఠశాల హెచ్‌ఎంలకు అందజేసినట్లు పేర్కొన్నారు.

జవాన్ యాదయ్య త్యాగం మరువలేనిది

వంగూరు: వీరమరణం పొందిన జవాన్ యాదయ్య త్యాగం మరువలేనిదని సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొండారెడ్డిపల్లిలో యాదయ్య 10వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య చిత్రపటానికి సీఐ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వేమారెడ్డి, వంగూరు ఎస్ఐ మహేందర్ పాల్గొన్నారు.

శ్రీనివాస పద్మావతి కళాశాల విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులతో ప్రిన్సిపాల్ మురళీధర్‌రావు

నాగర్‌కర్నూల్‌రూరల్: ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల్లో పట్టణానికి చెందిన శ్రీనివాస పద్మావతి కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ విభాగంలో ప్రథమ సంవత్సరంలో విద్యార్థిని 470 మార్కులకు 468 మార్కులు సాధించి స్టేట్ రెండో ర్యాంకు, జిల్లా మొదటి స్థానం సాధించింది. అదే విధంగా కల్యాణి 467 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు సాధించింది. శ్రీవిద్య 466, బీశాల్‌జీనా 464 మార్కులతో ప్రతిభ చాటారు. ప్రిన్సిపాల్ కే మురళీధర్‌రావు, అధ్యాపక బృందం విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అభినందించారు.

ఇంటర్ సప్లమెంటరీలో విద్యార్థులు ప్రతిభ..

కోడేరు: ఇంటర్ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు సోమవారం విడుదల అయ్యారు. ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలో 44 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 32 మంది. ద్వితీయ సంవత్సరం పరీక్షలో 37 మంది విద్యార్థులు హాజరకాగా 24 మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించారు. ఎంపీసీ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో గాయత్రి 470 మార్కులకు గాను 387 సాధించింది. ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో రాఘవేంద్ర 1000 మార్కులకు గాను 888 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బళ్లారి శేఖర్ తెలిపారు.

విద్యార్థులకు అక్షరాభ్యాసం



కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికట్ట ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల హెచ్‌ఎం పద్మ అధ్యక్షతన పాఠశాలలో సమావేశం నిర్వహించి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులకు కొత్త పలకలు అందించారు. అనంతరం అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. చిన్నారులతో కలిసి అక్షరాలను దిద్దారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు కలమ్మ, ఉపాధ్యాయులు చంద్రకళ, స్వప్న, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

బిజినేపల్లి: తిమ్మాజిపేట మండలంలోని రాళ్లచెరువు తండాకు చెందిన బాలమణి ప్లాటు దస్తావేజులు కన్పించడం లేదని సోమవారం మండల పోలీసులకు ఫిర్యాదు చేసింది. మూడు రోజుల కింద రాళ్లచెరువు తండా నుంచి తిమ్మాజిపేట మండల కేంద్రానికి ఆమె ప్లాటు దస్తావేజులు తీసుకొని (డాక్యుమెంట్ నెం. 9547–2021) ఆటోలు ప్రయాణించింది. ఆటో దిగే సమయంలో దస్తావేజులు కన్పించలేదు. దీంతో కంగారుపడి ఆటో ప్రయాణించిన మార్గంలో రెండు రోజుల పాటు వెతికినా ఫలితం దక్కలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపింది.

బాధిత కుటుంబానికి పరామర్శ

కల్వకుర్తిరూరల్: పట్టణానికి చెందిన పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్ మాతృమూర్తి నాగమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట చందురెడ్డి, పెద్దయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

చారకొండ: మండల కేంద్రానికి చెందిన బొల్లంపల్లి శ్రీను నాలుగు రోజుల కిందట గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో విద్యాశాఖ తనిఖీలు

కొల్లాపూర్: పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో సోమవారం విద్యాశాఖ అధికారులు తనిఖీ చేశారు. పట్టణంలో రెండు ప్రైవేట్ పాఠశాలల్లో స్టోర్ రూంలను అధికారులు సీజ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్ ఆయా పాఠశాలల్లో యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నారనే విషయాన్ని డీఈఓకు ఫిర్యాదు చేశారు. డీఈఓ ఆదేశాల మేరకు స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు శోభారాణి, వనజ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. స్టోర్ రూంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌ను ఉండటంతో సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు షైనీ, శ్రీధర్‌లకు నోటీసులు అందజేశారు. ఎంఐఎస్ విష్ణుయాదవ్, వారి వెంట ఏఐఎస్ఎఫ్ నేత ప్రేమ్ కుమార్ ఉన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ

లింగాల: మండలంలోని పద్మన్నపల్లిలో సోమవారం గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి గామాలో సభ్యత్వం తీసుకున్న వారికి ప్రతి నెల సరకులతో పాటు రూ.1,000 అందజేస్తామని మండల కోఆర్డినేటర్ భోజ్యానాయక్ తెలిపారు. నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, నారాయణపేట, మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాల్లో గామా ఫౌండేషన్ కార్యకలాపాలను కొనసాగిస్తుందని వివరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆస్పత్రి ఎదుట పారిశుద్ధ్య కార్మికుల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక జిల్లా జనరల్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల జీతాలను పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆస్పత్రి గేట్ ఎదుట ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ రఘు కార్మికులతో సమస్యలపై చర్చించారు. ఏడేండ్లుగా పనిచేస్తున్నా రూ.7500 జీతం ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అవినీతి అక్రమాల ఎస్ఎస్పీ ఏజెన్సీ నిర్వాహకులు కోర్టులో రిట్ పిటీషన్ వేసి టెండర్‌లు పూర్తి కాకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, శివుడు, సురేష్, ఆస్పత్రి కార్మికులు మణెమ్మ, రాధ, శిరీష, జ్యోతి, రాజుగౌడ్, యాదగిరి, ఖలీల్, నిరంజన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం కావని నిర్ధారణ



బియ్యం శాంపిల్స్ సేకరిస్తున్న అధికారులు(ఫైల్)

కల్వకుర్తిరూరల్: పట్టణానికి సమీపంలో ఉన్న రైస్ మిల్లులో రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేస్తున్నారనే సమాచారంతో నాలుగు రోజుల కిందట జిల్లా పౌర సరఫరాశాఖ అధికారులు, ఎస్ఐ మాధవరెడ్డిలు ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. మిల్లు ఆవరణలో ఉన్న డీసీఎం వాహనంలో సంచులలో ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. బియ్యం శాంపిల్‌లను ఈ నెల 20న ల్యాబ్‌కు పంపించారు. బియ్యాన్ని పరిశీలించిన ల్యాబ్ ఇన్‌చార్జ్ సాయిబాబా రేషన్ బియ్యం కావని నిర్ధారించడంతో సోమవారం అధికారులు ఉన్నతాధికారులకు నివేదిక అందించారు.

సమస్యలను పరిష్కరించాలని ధర్నా



అచ్చంపేటలో ఆర్డీఓ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం ఇస్తున్న కార్మికులు

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో కొన్నేళ్ల నుంచి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండుతున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు కావొస్తున్నా మధ్యాహ్న భోజనం వండే కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని విమర్శించారు.కార్మికులకు రూ.10 వేల వేతనంతో పాటు, బకాయిలను వెంటనే చెల్లించాలని, వంట గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. పిచ్చమ్మ, మంగమ్మ, రాములమ్మ, సాయిలమ్మ, గోరమ్మ, అస్లీ, అలివేల, మౌనిక పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఆందోళన చేపట్టారు. అనంతరం ఆర్డీఓ శ్రీనునాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ అప్పులు, బంగారు ఆభరణాలు తాకట్టుపెట్టి వంట ఏజెన్సీలు నడుపుతున్నారని వివరించారు. నిర్మలమ్మ, లక్ష్మి, యాదమ్మ, అన్నపూర్ణ, నిర్మల, కళమ్మ, లక్ష్మమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

అంతర్‌గంగను అభివృద్ధి చేయాలి



అంతర్‌గంగ శివలింగానికి పూజలు చేస్తున్న సంబు శోభ, మహిళలు

మన్ననూర్: నల్లమల అటవీ లోతట్టు ప్రాంతంలో ఉన్న అంతర్‌గంగను అభివృద్ధి చేయాలని మాజీ వైస్ ఎంపీపీ, వాసవీ మహిళా సంఘం జిల్లా నాయకురాలు సంబు శోభ కోరారు. సోమవారం అమ్రాబాద్ మండల కేంద్రానికి సుమారు 8 కిలో మీటర్ల దూరంలో ఉన్న అంతర్‌గంగను సందర్శించారు. శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ శ్రీశైలం ఉత్తర ద్వారమైన ఉమామహేశ్వరంను అంతర్‌గంగ పోలి ఉందన్నారు. ఏకాదశి, శివరాత్రి పర్వదినాల్లో భక్తులు అధికసంఖ్యలో తరలివస్తారని పేర్కొన్నారు. ప్రకృతి సహజంగా ఏర్పడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.

బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

లింగాల: బాల్య వివాహాలు చేయడం, బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహించడం చట్ట విరుద్ధమని పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, శకుంతల అన్నారు. సోమవారం మండలంలోని అప్పాయపల్లి, శ్రీరంగాపూర్ గ్రామాల్లో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కోనేరు సంస్థ కో ఆర్డినేటర్లు ఆంజనేయులు, శ్రీనివాస్‌యాదవ్, సువర్ణ, సలెమ్మ పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల నమోదు



కంప్యూటర్ ఆపరేటర్ వద్ద కూర్చున్న దరఖాస్తుదారులు

తాడూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా పొందిన దరఖాస్తుల ఆధారంగా కంప్యూటర్‌లో నమోదు ప్రక్రియ ముమ్మరం చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయా గ్రామాల నుంచి గృహజ్యోతి పథకానికి దరఖాస్తు నమోదు కోసం పలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సైటు రాకపోవడంతో కార్యాలయం చుట్టు వేచి ఉన్నారు. దరఖాస్తుదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కంప్యూటర్ ఆపరేటర్‌లతోపాటు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇబ్బందులకు గురయ్యారు. అనంతరం సైట్ రావడంతో నమోదు ప్రక్రియ మొదలైంది.

బ్యాంకులో సిబ్బంది కొరతతో ఇబ్బంది



బ్యాంకులో వేచి ఉన్న రైతులు

పెంట్లవెల్లి: మండలంలోని పెద్దకార్పాముల పంజాబ్ నేషనల్ బ్యాంకులో సిబ్బంది కొరతతో ఖాతాదారులకు, రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల బ్యాంకు మేనేజర్ బదిలీపై వెళ్లగా ఫీల్డ్ ఆఫీసర్ అందుబాటులో ఉండటం లేదు. క్యాషియర్‌తోపాటు మరో ఇద్దరు అధికారులే ఉండడం వలన డబ్బులు జమ, డ్రా చేసేందుకు వినియోగదారులు గంటల తరబడి బ్యాంకు వద్ద వేచి ఉండే పరిస్థితి దాపురించింది. బ్యాంకులో ఉన్న ఖాళీలు భర్తీ చేసి ఇబ్బందులు తొలగించాలని మహిళలు, రైతులు కోరారు.

పంచాయతీ కార్మికుల నిరసన



ఎంపీడీఓ కార్యాలయం అధికారికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు, నాయకులు

తెలకపల్లి: గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోపస్ లక్ష్మన్ అన్నారు. సోమవారం మండల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు ఎనిమిది నెలలుగా ఉన్న పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు అత్యధికంగా దళిత సామాజిక బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే ఉన్నారన్నారు. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితులలో వారి కుటుంబాలతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు. లేని పక్షంలో ఈ నెల 26న కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగుల కార్మికుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, మండల ఉపాధ్యక్షుడు వీరస్వామి, రామకృష్ణ, సీపీఎం మండల నాయకులు విజయగౌడ్, కేవీపీఎస్ మండల నాయకులు నందిపేట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి



యూనిఫాంను అందజేస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

తాడూరు: విద్యార్థులు చదువులో రాణించాలని ఎంఈఓ భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఐతోల్ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంతో పాటు నోటు పుస్తకాలు అందజేశారు. ఆయా పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు బడి బయట ఉన్న పిల్లల వివరాలు సేకరించి ఇంటింటి తిరిగి బడిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలతోపాటు, యూనిఫాం, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వివిధ వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు పేద విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట



వెల్దండలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ: రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. రూ. 2లక్షల వరకు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడంతో సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పంటల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రాజెక్టులను పూర్తి చేసి పంటలకు సాగునీరు అందిస్తామన్నారు. మండలంలో కేఎల్ఐ కాల్వ పనులను వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. నాయకులు మోతిలాల్‌నాయక్, భూపతిరెడ్డి, పర్వత్‌రెడ్డి, కృష్ణముదిరాజ్, రషీద్, ఎర్రశ్రీనుముదిరాజ్, పుల్లయ్య, శేఖర్, తిరుపతిరెడ్డి, హమీద్, శ్రీనివాస్‌యాదవ్, అలీ, కృష్ణ, చెన్నయ్య, తదితరులు ఉన్నారు.



గోకారంలో..

చారకొండ: మండలంలోని గోకారంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు భాస్కర్ రెడ్డి, మాధవి, ఎంపీటీసీ లక్ష్మమ్మ, నాయకులు కొండల్, నాగేష్, దేవయ్య, సైదులు, సత్తయ్య, కిష్టయ్య, తదితరులు ఉన్నారు.